క్లుప్తంగా

ఎడ్ల బండ్ల ఊరేగింపు



అయ్యవారిపల్లిలో ఎడ్లబండ్లు తిప్పుతున్న గ్రామస్తులు

షాద్‌నగర్‌రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అయ్యవారిపల్లిలో ఆదివారం ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ బండ్లను, పశువులను అందంగా ముస్తాబు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది పండుగ సందర్భంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయతీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, లక్ష్మయ్య, శ్రీను, రవీందర్, అంజన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దర్శన్‌కు పితృ వియోగం

నివాళి అర్పించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: హైతాబాద్ మాజీ సర్పంచ్ పెద్ద జంగని దర్శన్ తండ్రి నారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో దర్శన్ కుటుంబాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాబాద్ జెడ్పీటీసీ సభ్యుడు పట్నం అవినాశ్ రెడ్డి పరామర్శించారు. నారాయణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, నాయకులు భూపాల్‌రెడ్డి, శ్రీను, లక్ష్మయ్య తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్

కేశంపేట: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలా మారిందని ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన రుక్కమ్మకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.34వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కును ఆదివారం ఎంపీపీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాసులు, పర్వత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో ఆలయ కమిటీ సభ్యులు

షాద్‌నగర్‌టౌన్: మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఆశన్నగారి మల్లారెడ్డి కుమారులు వెంకటేశ్వర్ రెడ్డి, ఆనందీశ్వర్‌రెడ్డి రూ.2లక్షల విరాళం అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా షెట్టర్ నిర్మాణానికి విరాళం అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్‌గుప్తా, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ



వాసవీ క్లబ్ వారు పంపిణీ చేసిన గాలిపటాలతో చిన్నారులు

షాద్‌నగర్‌టౌన్: సంక్రాంతి సందర్భంగా సోమవారం షాద్‌నగర్ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గార్లపాటి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వంద మంది చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాండురంగయ్య, వెంకటరమణ, వినోద్‌కుమార్, నర్సింహ్మగుప్తా, పాలాది వెంకటరమణ, బాల రాజేశ్, శ్రీనివాస్, జగదీశ్వర్, రాంమోహన్, మాణిక్యం, సురేశ్, బాదం సుధాకర్, శ్రీనివాస్, త్రినాథ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: ఎలికట్టలో ముగ్గులను పరిశీలిస్తున్న శంకర్



కొందుర్గు: ముట్పూర్‌లో ముగ్గు వేస్తున్న యువతి



షాద్‌నగర్ రూరల్: రంగులు అద్దుతున్న చిన్నారులు

ముత్యాల ముగ్గులు.. ఎగిరిన పతంగులు

- నందడిగా సంక్రాంతి సంబురాలు
- కోలాహలంగా మారిన పల్లెలు

సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇంటి ఎదుట అందమైన ముగ్గులు వేసి రంగులు అద్దారు. గొబ్బెమ్మలకు నవధాన్యాలు, గరక, పువ్వులు, రేగింపండ్లు సమర్పించి పూజలు చేశారు. పిండి వంటలు ఆరగించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. యువకులు, చిన్నారులు డీజేలు పెట్టుకుని గాలిపటాలు ఎగురవేస్తూ సందడిగా గడిపారు. పలు చోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. – చేవెళ్ల, షాద్‌నగర్ జోన్ బృందం



శంకర్‌పల్లి: శేరిగూడలో గాలిపటాలతో యువకులు, చిన్నారులు



చేవెళ్ల: పాలు పొంగించి నమస్కరిస్తున్న చిన్నారులు



మొయినాబాద్: రంగులు అద్దుతున్న చిన్నారి



షాబాద్: సంకెపల్లిగూడలో..



షాద్‌నగర్ రూరల్: గాలిపటాలను ఎగురవేస్తున్న నాయకులు

లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ ఫౌండర్ నియామకం

చేవెళ్ల: మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్(వంశపారపర్య సభ్యుడి)గా పూజారి రాఘవేంద్ర చారి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన అధికారి ఇన్‌స్పెక్టర్ మధుబాబు, దేవస్థానం ఈఓ శ్రీనివాసులు, ఆలయ మేటిదారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పూజారి రాఘవేంద్రచారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉండడంతో ఈ ఆలయ పూజారుల నుంచి ఒకరు ఫౌండర్‌గా కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా గతంలో ఉన్న పూజారి ప్రభు మృతిచెండటంతో ఆయన స్థానంలో రాఘవేంద్ర చారికి అవకాశం వచ్చిందన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్

షాద్‌నగర్: నిరుపేదల సమస్యల పరిష్కారానికి బహుజన సమాజ్‌వాది పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటికీ పేదలు ఇబ్బంది పడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూపీలో నాలుగుసార్లు పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు మాయావతి ఎంతో శ్రమించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుమార్, నాయకులు శివకుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్‌గూడలో శ్రీకృష్ణస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గోవింద గోమాత వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ.. నెల రోజులు ప్రత్యేక హోమాలు నిర్వహిమచామన్నారు. గోమాత వత్రం నిర్వహించామన్నారు. అనంతరం లడ్డూ వేలంలో పాల్గొన్న చంపాపేట్‌కు చెందిన రాజు దంపతులు రూ.44వేలకు దక్కించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నరేశ్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, నారాయణగౌడ్, శేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



రాజు దంపతులకు లడ్డూ అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఓటమి.. గెలుపునకు నాంది

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: ఓటమి.. గెలుపునకు నాంది అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దూసకల్‌లో నిర్వహించిన డీపీఎల్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదర్భంగా ఆయన విజేతలకు ట్రోఫీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చందు, కుమార్, హైమద్, ఆనంద్‌గౌడ్, హరికుమార్, అంజిగౌడ్, లక్ష్మయ్య, కిట్టు, ఫయాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

చేవెళ్ల: ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ ఏఎస్ఐ చందర్‌నాయక్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా కమ్మెట మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి సహకారంతో కమ్మెట బస్‌స్టేజీ వద్ద వాహనాల వేగ నియంత్రణకోసం బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. సంక్రాంత్రి పండుగరోజున వీటిని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏఎస్ఐ మాట్లాడుతూ.. రోడ్డుపై ప్రమాదాల నివారణలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాత హన్మంత్‌రెడ్డిని ట్రాఫిక్‌పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాజు, నాయకులు మాధవ్‌గౌడ్, రాంచంద్రయ్య, రాజు, సురేందర్‌గౌడ్, ఆంజనేయులు, శశి, నరేందర్, శేఖర్, అరవింద్ పాల్గొన్నారు.

రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం రవాణా వ్యవస్థకు ప్రత్యేక నిధులను విడుదల చేస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని లేమామిడి శివారులోని గాంధీ శంకర్‌పల్లి వద్ద తలకొండపల్లి శివారు నుంచి రూ.6.5కోట్ల నిధులతో చేపడుతున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ యాదవ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, లేమామిడి సర్పంచ్ శ్రీశైలంగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, విశ్వనాథం, లక్ష్మయ్య, అంజిరెడ్డి, చంద్రశేఖర్, దశరథ, యాదగిరిరావు, వెంకటయ్య పాల్గొన్నారు.



కేశంపేట: రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

దైవ చింతన అలవర్చుకోవాలి

షాద్‌నగర్: ప్రజలు దైవ చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని గిరాయిగుట్ట గ్రామంలో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా జాతరను నిర్వహించారు. ఈ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

చేవెళ్ల: మండలకేంద్రంలోని రజకనగర్, మల్లికార్జున రెడ్డి కాలనీలలో సంకాంత్రి సందర్భంగా నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు ఇంటింటికి బోనమెత్తి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పు ళ్ల, డీజేల హోరు, పోతురాజుల నృత్యాలు, యువకుల కేరింతల నడుమ ఊరేగింపు కొనసాగింది.



పోతురాజుల నృత్యం

కల్యాణ మండపం నిర్మిస్తాం

మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి హామీ

కొందుర్గు: వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి సహకరిస్తానని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సంజీవపురం చింతల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులుగా బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఆలయ ఆవరణలో కల్యాణ మండపాన్ని నిర్మిచేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దేవాలయ చైర్మన్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు లింగంగౌడ్, నర్సింలు, రామకృష్ణ, మాసయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి పూజలో పాల్గొన్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ఉత్సాహంగా ఆటల పోటీలు



మొయినాబాద్ రూరల్: పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ శోభ



మొయినాబాద్: విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్ఐ ప్రణయ్‌తేజ్



షాద్‌నగర్‌రూరల్: ట్రోఫీ అందుకుంటున్న క్రీడాకారులు

విజేతలకు బహుమతుల అందజేత

మొయినాబాద్‌రూరల్: క్రీడలు శారీరక ధృడత్వానికి ఉపకరిస్తాయని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ దారెడ్డి శోభా వెంకట్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి సమీపంలోని గోల్కొండ క్రికెట్ గ్రౌండ్‌లో మండల స్థాయి క్రికెట్ పోటీలు దారెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఈ పోటీలను సర్పంచ్‌శోభారెడ్డి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధయ్య, నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మొయినాబాద్: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మొయినాబాద్ ఎస్ఐ ప్రణయ్‌తేజ్ అన్నారు. సురంగల్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆరు జట్లు పాల్గొనగా ఆర్‌కే జట్టు, లయన్స్ జట్టు ఫైనల్‌కు చేరుకుని తలపడ్డాయి. ఫైనల్‌లో ఆర్‌కే జట్టు విజయం సాధించింది. ఆర్‌కే జట్టుకు రూ.5 వేల నగదు, ట్రోఫీని ఎస్సై అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన లయన్స్ జట్టుకు రూ.3వేలు, మూడోస్థానంలో నిలిచిన ఏబీకే జటుకు రూ.2 వేలు నగదు, షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు వినోద్‌కుమార్, కన్న, అనిల్‌కుమార్, కిట్టు, రాంచందర్, చిన్న, శ్రీనివాస్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో నూతన పరిచయాలు

షాద్‌నగర్‌రూరల్: క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల నూతన పరిచయాలు ఏర్పడుతాయని గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలో విఠ్యాల ప్రీమియర్ లీగ్(వీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో ముంబై ఇండియన్స్, ఆర్‌సీబీ జట్లు తలపడి ముంబై ఇండియన్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్రీడాపోటీలతో ప్రతిభ వెలికితీయవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారదానెహ్రూ, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మొయినుద్దీన్, రాములు, రాఘవేందర్‌గౌడ్, రమేశ్, ప్రశాంత్, నందు, వంశీ, దుర్గేశ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు: టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యం బయటికి వస్తుందని సర్పంచ్ భూపాలచారి అన్నారు. వారం రోజులుగా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని పెద్దఎల్కిచర్ల గ్రామంలో పెద్దఎల్కిచర్ల ప్రీమియర్ లీగ్ సీజన్–3 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం కోల్‌కత్త నైట్ రైడర్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో కోల్‌కత్త నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆ జట్టు సభ్యులకు నిర్వాహకులు ప్రథమ బహుమతిగా రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మంగమ్మ, ఆర్గనైజర్లు గౌస్, సత్యం, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు జాతీయ అవార్డులు

ఏజీవర్సిటీ: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో యువ వ్యవసాయ దారులను జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులతో సత్కరించారు. అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ కింది శిక్షణ పొందిన 82 మంది ఉత్తమ అగ్రిప్రెన్యూర్‌లకు జాతీయ అవార్డులను అందజేశారు. భారత ప్రభుత్వం వ్యవసాయ క్లినిక్, అగ్రిబిజినెస్ సేవల ద్వారా రైతులకు గణనీయమైన సహకారం అందించేందుకు జాతీయ స్థాయిలో 8 నోడల్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్‌లను ఏర్పాటు చేసినట్లు మేనేజ్ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మేనేజ్‌లో ఇప్పటి వరకు 83 810 మంది అగ్రి గ్రాడ్యుయెట్లు శిక్షణ ఇవ్వడం జరిగిందని 36560 అగ్రి వెంచర్లను స్థాపించడం జరిగిందన్నారు. రైతులకు సేవలు అందించడం ద్వారా స్వయం ఉపాధిని సాధించడంతో పాటు గ్రామీణ యువతకు ఉద్యోగాలు కల్పించగలుతున్నామన్నారు. వీటితో పాటు ఉత్తమ అగ్రిప్రెన్యూర్స్, ఉత్తమ నోడల్ శిక్షణా సంస్థలకు అవార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఏఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ సజీత్‌కుమార్ కున్నలత్, నాబార్డ్ జనరల్ మేనేజర్ శ్రీమతి నివేదిత తివారీ, పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు,అధికారులు పాల్గొన్నారు.